

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం । 02 । అక్టోబర్ । 2023 । పేజీలు : 10




జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు మాతృమూర్తి ఆదివారం కన్నుమూశారు. ఆమె భౌతిక కాయానికి రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మ శాంతి కోసం ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అభివృద్ధికి గుమ్మంగా నగరాన్ని తీర్చిదిద్దా..

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం అక్టోబరు01(మనం బ్యూరో) :**
ఖమ్మం నగరాన్ని అభివృద్ధికి గుమ్మంగా తీర్చిదిద్దామని, నగర ప్రజల అవసరాలకనుగుణంగా ప్రతి డివిజన్లో రహదారులు, డ్రైన్లు, పార్కులు, జంక్షన్లు, సెంట్రల్ లైటింగ్, ఏర్పాటు చేసి అభివృద్ధి పర్చడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పలు డివిజన్లలో రూ.1.47 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 18వ డివిజన్ శ్రీరామ్ హిల్స్ నందు రూ.20 లక్షలతో విడిఎప్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్డున్ను, ఓపెన్ జిమ్, మున్సిపల్ సాధారణ నిధులు రూ.32.96లక్షలతో ఏర్పాటు చేసిన పార్క్ ను మంత్రి పారంభించారు. 18వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం.10లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 31 వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్ నందు సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ నిధులు రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ 2లో...



# కేటీఆర్...అడ్డగోలుగా మాట్లాడొద్దు

- మీ భాష, ప్రవర్తన ఇకనైనా మార్చుకోండి..
- పదేళ్లలో ఒక్క బహుళార్థక సాధక ప్రాజెక్టును కట్టారా..?
- సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క హితవు
- రాబోయే ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని వెల్లడి

వివరాలు 2లో..

# కాంగ్రెస్‌దే తెలంగాణ

- నయవంచక బీఆర్ఎస్ పాలకులను ఓడించేందుకు ఉవ్విళ్లూరుతున్న ప్రజలు
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పాలేరు నియోజకవర్గంలోని 3 మండలాల్లో పర్యటన



**ఖమ్మం, అక్టోబర్ 1(మనం బ్యూరో):**
నయవంచక బీఆర్ఎస్ పాలకులను ఓడించేందుకు ప్రజల ఉవ్విళ్లురుతున్నారని... పక్కాగా రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు... దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే తెలంగాణలో విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చెర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో ఆదివారం పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని... నిరుద్యోగ భృతి ఊసేలేదని... 2లో...

# మ హిళా కానిస్టేబుల్ శ్రీదేవికి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

-ఘనంగా నివాళులర్పించిన ఎస్పి వినీత్ జీ

-అంతియ యాత్రలో పాల్గొన్న ఎంఎల్‌ఏ వనమా



వివరాలు మెయిన్ 8లో..



# కేటీఆర్... అడ్డగోలుగా మాట్లాడొద్దు

## మీ భాష, ప్రవర్తన ఇకనైనా మార్చుకోండి..
## పదేళ్లలో ఒక్క బహుళార్థక సాధక ప్రాజెక్టును కట్టారా..?
## సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క హితవు
## రాబోయే ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని వెల్లడి

ఖమ్మం, అక్టోబర్ 1(మనం బ్యూరో) : కేటీఆర్ చదువుకున్న వ్యక్తి, కొంచెం ప్రపంచ జ్ఞానం తెలిసిన వారు, సంస్కారయుక్తంగా మాట్లాడుతారని నిన్న ఖమ్మం వచ్చినప్పుడు ఆశించాం. ఆయన భాష సంస్కార యుక్తంగా లేకపోవడం విచారకరం. 150 సంవత్సరాలు నిండిన కాంగ్రెస్ పార్టీ కి వారంటీ లేదంట, ముసలి నక్క ఏం చేస్తుందని కేటీఆర్ మాట్లాడటం ఏం భాష?, అడ్డగోలుగా మాట్లాడొద్దు, భాష, ప్రవర్తన మార్చుకోవాలని మంత్రి కేటీఆర్‌కు సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క హితవు పలికారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం వచ్చి మీటింగ్ పెట్టిన మీరు ప్రజలకు ఏం చేస్తారు? మీ విధానాలు ఏంటి? ఏం చేయబోతున్నారు? చెప్పకుండా అనవసర భాషను ప్రయోగించి సంస్కారం పోగొట్టుకున్నారని విమర్శించారు. ఖమ్మం పర్యటన చేయడానికి మీకు భయం పట్టుకున్నది అందుకనే విపక్ష పార్టీల నాయకులను పోలీసు లతో ముందస్తు గృహనిర్బంధం చేయించి , నువ్వు ఒక్కడివే పోలీసుల మధ్యన పర్యటన చేయడం నీకు ఎంత భయం ఉందో కనిపించిందన్నారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు వచ్చిన రోడ్డును అడిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏం చేసిందో... ఏంటో చెప్పేది. మీపాలనలో ఇన్నాళ్లు ఉండి ఉంటే నువ్వు ఖమ్మం రావడానికి ఎద్దుల బండిలో నెల రోజులు పట్టేది. పదేళ్లలో ఒక్క రోడ్డునైనా మీరు బాగు చేశారా? పదేళ్ల పరిపాలనలో బహుళ ప్రాజెక్టు ఒకటైన కట్టారా? ప్రజలకు పనికొచ్చే పరిశ్రమలు పెట్టారా? ఇరిగేషన్ ప్రాజెక్టు ఒకటైన పూర్తి చేశారా? త్రిబుల్ ఐటీ ఏర్పాటు చేశారా? సంపద అంతా ఏం చేశారు? ఎటు పోయింది?గుండు సూది ఉత్పత్తి చేయలేని దేశాన్ని చంద్రమండలానికి రాకెట్లు, శాటిలైట్స్ పంపించి స్థాయికి అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం మర్చిపోవద్దన్నారు. అమెరికాతో సైన్స్ లో పోటీపడి స్థాయికి దేశాన్ని అత్యున్నత స్థానానికి తీసుకెళ్ళింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రపంచం తో పోటీపడే విధంగా కంప్యూటర్ విప్లవం తీసుకొచ్చాం, అమెరికా అగ్రరాజ్యంలో ఉన్న ఐటీ కంపెనీలకు సీఈవోలుగా నేడు భారతీయులు ఉన్నారంటే దానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. తినడానికి తిండి దొరకని కరువు పరిస్థితుల నుంచి దేశంలో ఆకలి చావులు లేకుండా చేయడానికి హరిత విప్లవం తీసుకువచ్చి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి ప్రపంచానికి ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకువెళ్లింది కాంగ్రెస్ మాత్రమేనన్నారు. శ్వేత విప్లవం, నీలి విప్లవం పంచవర్ష ప్రణాళికలు మిశ్రమ ఆర్థిక విధానాలు తీసుకువచ్చింది కాంగ్రెస్ పారీ కాదా అని ప్రశ్నించారు. దేశ సంపద ప్రైవేటు వ్యక్తులకు వెళ్లకుండా కాపాడి, సంపద ప్రజలకు చెందే విధంగా చేశాం. దేశంలో భూ సంస్కరణలు తీసుకొచ్చాం. మీ లాంటి దొరలు భూములను గుప్పెట్లో పెట్టుకొని ప్రజలను పీడిస్తుంటే భూములను పేదలకు పంచి భూములపై వాటా కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఉత్పత్తి రంగాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాం, బ్యాంకులను జాతీయ చేసి గొంగడి వేసుకున్న వారు సైతం బ్యాంకు మెట్ల ఎక్కి రుణాలు పొందే విధంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 20 సూత్రాలు తెచ్చి పేదల బతుకుల కావలసిన అవసరాలు తీర్చింది తమ పార్టీయేనన్నారు. ఈరోజు దేశం సుభిక్షంగా సైన్స్, టెక్నాలజీ, విద్యా వ్యవస్థలు ఇరిగేషన్ ప్రాజెక్టులు త్రిబుల్ ఐటీ, సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ వేసిన పునాదులు వేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మీలాగా నియంతృత్వంగా వ్యవహరించి ఉంటే రాజకీయంగా మీలాంటి వాళ్ళు ఈ దేశంలో పుట్టి ఉండే వారే కాదన్నారు. ప్రశ్నించే ప్రజలు ఉండాలి. ప్రజాస్వామ్యం ఉండాలి. అని కోరుకునేది కాంగ్రెస్ పార్టీ.ప్రజలు ఇచ్చే వినతులు చదివి సమాధానం చెప్పే ధైర్యం ఉండాలి. ప్రజల నుంచి వినతులు తీసుకున్న ధైర్యమే లేకపోతే ఎలా కేటీఆర్? గృహ నిర్బంధం చేసి మైక్ ఉందని నోటికి వచ్చి మాట్లాడి వెళ్ళిపోతే ఎలా? అని ప్రశ్నించారు. పోలీసులు, మిగతా ప్రభుత్వ వ్యవస్థలు ప్రజల ధన మాణా ప్రాణాలు కాపాడటానికి ఉండాలే తప్ప మీకు రక్షణ ఇవ్వడానికి కాదు. మీరు చేసిన తప్పిదాల వల్ల ప్రజలు ఆగ్రహం నుంచి తప్పించుకోవడానికి పోలీసులను అడ్డుగా పెట్టుకోవడం సరికాదన్నారు. ఈ పది సంవత్సరాల పాలనలో వ్యవస్థలు కూల్చారు. సంస్థలను నాశనం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ప్రజల ఆస్తులను అప్పనంగా అమ్మేస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాలు అమ్ముతున్నారు. అడిగితే కేసులు. ప్రశ్నిస్తే వేధింపులు. ఇదేనా మీ బంగారు పాలన? కేటీఆర్ .. ఇకనైనా మీ భాష మార్చుకోండి అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదన్నారు. మీ భాష మీ ప్రవర్తన ను ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. తెలంగాణలోని 80 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ను ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు భయపడిపోయి వారంటీ లేదంటున్న కేటీఆర్, బిఆర్ఎస్ పాలకులకే రాష్ట్రంలో ఇక వారంటీ లేకుండా ప్రజలు చేస్తారన్నారు. దళితులకు మూడెకరాలు, దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో వారంటీ లేకుండా ప్రజలు చేయబోతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలు ప్రకటించడానికి ముందే మేధో సంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వం సమిష్టిగా కూర్చొని బడ్జెట్ పై లెక్కలు వేసి లోతైన అధ్యయనం చేసిన తర్వాతనే అమలుకు సాధ్యం కాబట్టే ఆరు గ్యారెంటీలు ప్రకటించామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజలకు చెందడానికి ఇష్టపడని బిఆర్ఎస్ పాలకులు కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రం తెచ్చుకున్నదే ప్రజలు బాగుపడాలని, అందుకే ప్రజల సంపద ప్రజలకు చెందడానికి ఈ ఆరు గ్యారంటీలు ప్రకటిస్తే మీకు కలుగుతున్న బాధ ఏంటో సూటిగా చెప్పాలన్నారు. ఎన్ని మీటింగ్లు పెట్టిన పోలీసులతో ఎంత నిర్బంధం చేసినా ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపిస్తారన్నారు. బిఆర్ఎస్ పాలకుల బెదిరింపులకు ప్రజలు భయపడరని, గొర్రెల వద్ద తోడేళ్ళను కాపలా పెట్టినట్టు అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ ప్రజలు కేటీఆర్ కు గొర్రెలు, మేకల్లా కనిపిస్తున్నారా? తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన యోధులు, తెలివైన ప్రజలను గొర్రెలు మేకలతో పోల్చిన మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు లకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేటీఆర్ పార్టీ ఆవగింజంత. దేశంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద పార్టీ. బిఆర్ఎస్ తో కాంగ్రెస్ ను పోల్చితే ఎట్లా? ఏ రాష్ట్ర అవసరాలు ఆ రాష్ట్రానికి ఉంటాయి. అక్కడి ప్రజల అవసరాలకు అనుగుణంగానే పరిపాలన చేయాలి. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హెడ్ క్వార్టర్ హైదరాబాద్ ప్రగతి భవనే కదా! సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను వారి ఎమ్మెల్యేలు ప్రకటిస్తున్నారా? లేక వారి సొంతంగా నియోజకవర్గ కేంద్రాలలో నిర్ణయాలు తీసుకొని ప్రకటిస్తున్నారా? ఈ మాత్రం అవగాహన లేకుండా విమర్శలు చేయడం విచారకరమన్నారు. గత ఎన్నికల అప్పుడు వివిధ రాష్ట్రాలకు డబ్బులు పంపించిన చరిత్ర మీకు ఉంది. కాంగ్రెస్ కు ఆ చరిత్ర తెలియదు. కాంగ్రెస్ వ్యక్తుల చుట్టూ తిరుగదు. సిద్ధాంతం, పార్టీ, చుట్టూ తిరుగుతుంది. ప్రజలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను చూసి ఓట్లు వేస్తారు. ఎవరో ముఖ్యమంత్రి అవుతారని ఓట్లు వేయరు. ప్రజలను అపహస్యం చేసే పని కాంగ్రెస్ ఎప్పటికీ చేయదుచేవెళ్ల డిక్లరేషన్ లో తమ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే దళిత కుటుంబాలకు 15 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం బడ్జెట్లో 30% నిధులను దళిత, గిరిజనులకే కేటాయించి ఖర్చు పెడితే మేము ప్రకటించిన వాటికి నిధుల సమస్యనే ఉండదు.ప్రతి అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పది మందికి పైగా ఆశావాహులు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కొత్త, పాత కలయిక, పార్టీకి లాయల్టీ, సామాజిక న్యాయం అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ స్క్రీనింగ్ కమిటీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ లోతైన చర్చ చేసిన తర్వాత అభ్యర్థులను ఎంపిక చేస్తుంది అధిష్టానం త్వరలో ప్రకటిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం భావజాలం నమ్మి సేవ చేసిన వారిని ఎవరిని పార్టీ వదులుకోదు. వారిని గౌరవిస్తాం. సముచిత స్థానం కల్పిస్తామన్నారు. దేశంలో మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఏర్పాటు చేసిన కూటమిలో ఉన్న వామపక్షాలతో రాష్ట్రంలో ఎన్నికల పొత్తుల గురించి చర్చలు జరుగుతున్నాయన్నారు. బావ సారూప్యత కలిగిన పార్టీలు కాంగ్రెస్తో కలిసి వచ్చే పార్టీలతో కచ్చితంగా పొత్తులు పెట్టుకుంటామన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇతర పార్టీలోకి వెళ్లకుండా ఉండటానికి సీఎం కేసీఆర్ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించారు కానీ కాంగ్రెస్కు అలాంటి సమస్య లేదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కాంగ్రెస్ పార్టీ ముందస్తుగానే అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేస్తోందన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అద్యక్షులు పిసిసి సభ్యులు మహ్మద్ జావేద్, పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలాజి నాయక్,జిల్లా కిసాన్ కాంగ్రెస్, మైనారిటీ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మద్ది వీరారెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధికి గుమ్మంగా నగరాన్ని తీర్చిదిద్దా

(మొదటి పేజీ తరువాయి)

రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ప్రజల విజ్ఞప్తి మేరకు ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. కనీసం నడవడానికి కూడా సరైన రోడ్డు మార్గం లేని పరిస్థితుల నుండి నేడు అన్ని ప్రధాన రహదారులు విస్తరించి సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్లు ఎర్పాటు చేసి, అన్ని గల్లీలలో అత్యాధునిక టెక్నాలజీతో నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మించి ప్రజా రవాణాను మెరుగు పరచడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి ముందు సీసీ డ్రైన్ లతో పాటు సీసీ రోడ్లు నేడు ఉన్నాయని, వీటితో పాటు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందించడం జరిగిందన్నా రు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్, కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణా రావు, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఎసిపి గంటా వెంకట్రావు, జి శ్రీనివాస్, కాటా సత్యనారాయణ బాబ్జీ, కమర్తపు సరిత, సుజాత, రైస్ మిల్లర్లస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వర రావు, తోట ఉమరాణి వీరబద్రం, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, మేడారపు వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, రమాదేవి, దండగల రాంబాబు, వేముల వీరయ్య, వల్లేపు భద్రం, తమ్మిశెట్టి గోవింద్, వల్లెపు శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దే తెలంగాణ...!

(మొదటి పేజీ తరువాయి)



డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చింది లేదని... దళితులకు మూడు ఎకరాల హామీ నెరవేర్చలేదని... వీటితో పాటు ఇంకా ఎన్నో మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అబద్దాపు మాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ అవే మభ్యపు మాటలతో మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొడతామని కలలుగంటున్న బీఆర్ఎస్ పాలకుల కలలు కలలుగానే మిగిలిపోవడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజానీకమంతా కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడెప్పుడు ఓట్లు వేయాలని ఎదురుచూస్తున్నారన్నారు. ఇంకో రెండు నెలలు ఓపిక పట్టండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు వంద రోజుల్లోనే అమలు చేసి చూపెడుతుందని తద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందనే భరోసా ఇస్తూ తన పర్యటనను కొనసాగించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# ప్రతి కుటుంబానికి దళితబంధు అందించాలి

... కాంగ్రెస్‌పై కేటీఆర్ అవాకులు, చెవాకులు పేలారు
...మీరిచ్చిన హామీల సంగతేంటి..?
... కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్



**సత్తుపల్లి సెప్టెంబర్ 01(మనం న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇచ్చిన తర్వాతే బీఆర్ఎస్ పార్టీ ఓట్లు అడగాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశలంఓ ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 25 వేల పైచిలుకు దళిత కుటుంబాలు కు దళిత బంధు ఇచ్చిన తర్వాతే బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే సండ్ర ఓట్లు అడగాలన్నారు. అబద్ధపు హామీలు మోసపూరిత జీవోలుతో నియోజకవర్గ ప్రజలను రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని, రానున్న రోజుల్లో ప్రజలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఆనాడు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని పది సార్లు రాయబారాలు పంపి వారి చుట్టూ ప్రదర్శనలు చేసి పార్టీలోకి తీసుకొని వారిని మోసం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వారు పదవి కోసం ఎప్పుడూ ఆరాటపడే వ్యక్తులు కాదని, వ్యక్తిత్వం ఉన్న మనుషులని జిల్లాలో ఎవరి వ్యక్తిత్వం ఏంటి , ఎవరు ఎలాంటి వారు తెలుసుకొని కేటీఆర్ వ్యాఖ్యలు చేయాలని హితవు పలికారు. కెసిఆర్ కుటుంబానికి భద్రాచలం రాములు వారి శాపం ఉందని, తారక రామారావు చెప్పే అబద్ధాలు రాముడు వినలేక భద్రాచలం పర్యటన రద్దు చేసేలా శపించాడని పేర్కొనానరు. గత వరదల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలానికి 1000 కోట్లు ప్రకటించి జీవో జారీ చేసి ఇప్పటివరకు ఎందుకు ఖర్చు చేయలేదన్నారు. నిన్నటి సభలో మీ అబద్ధపు హామీలు మోసపూరిత జీవోలు చూసి భద్రాచలం రాముడు భయపడి పోయి భద్రాచలం పర్యటన రద్దు చేయించాడన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మీ కుటుంబ సభ్యులు సోనియా గాంధీ కాళ్లపై పడి బీఆర్ఎస్ పార్టీని విలీనం చేస్తామని చెప్పి మోసం చేసిన మాట వాస్తవం కాదా? అన్నారు. కేసీఆర్‌ను అడుగు కాంగ్రెస్ పార్టీ వలన తెలంగాణ వచ్చిందన్న విషయం చెబుతారన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అదే కాంగ్రెస్ పార్టీ ఓట్లతో గెలిచి నీ పక్కన కూర్చున్న ఎమ్మెల్యే సండ్రను అడుగు అని అన్నారు. మిషన్ భగీరథ నల్లా నీళ్లు ఎన్ని కుటుంబాలకు సత్తుపల్లి నియోజకవర్గంలో అందిస్తున్నారో లెక్కలు చెప్పండన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం శాశ్వత ప్రాజెక్టులు ఏమైనా చేపట్టారా అన్నారు. ఆరు నెలల వ్యవధిలో టిఎస్పిఎస్ పరీక్షలు నిర్వహిస్తే ప్యాకేజీలు తీసుకొని పేపర్ లీక్ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అన్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిత్వాన్ని మాట్లాడే స్థాయి మీకుందా, గత ఎన్నికల్లో నాకు ఖమ్మం ఎమ్మెల్సీ ఇస్తానని, కాదు నల్లగొండ ఇస్తానని, మళ్లీ మాట మార్చి మల్కాజ్గిరి ఇస్తానని తండ్రి కొడుకు మోసం చేసింది వాస్తవం కాదా అని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాదని పార్టీలో ఒక్కరోజు ముందు చేరిన నామా నాగేశ్వరరావుకు ఎందుకు పార్లమెంటు టికెట్ ఇచ్చారు, ఎన్ని కోట్ల రూపాయలు తీసుకున్నారు, సీట్లు అమ్ముకునే సంస్కృతి బి ఆర్ ఎస్ పార్టీకే ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సండ్రను, మెచ్చ నాగేశ్వరరావుకు ఎన్ని కోట్లు ఇచ్చి కొన్నారు చెప్పాలని డిమాండ్ చేశారు. భట్టి విక్రమార్కను విమర్శించే స్థాయి మంత్రి కేటీఆర్ కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని హితవు పలికారు. సత్తుపల్లి అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటే తక్షణమే సత్తుపల్లి ని జిల్లాగా ప్రకటించి పరిపాలన విధానం చేపట్టాలన్నారు. బీసీ సెల్ జాతీయ అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలు కోసం కొట్లాడితే నీళ్లు కేసీఆర్ ఫామ్ హౌస్ కు, నిధులు కెసిఆర్ ఇంటికి నియమకాలు కేసీఆర్ బంధువులకే జరిగాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని అబద్ధపు హామీలు మోసపూరిత జీవోలు జారీ చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని 54% బిసిలు తెలంగాణలో ఉంటే బీసీలకు 21 సీట్లు ఇచ్చి మోసం చేసిందని రాబోయే ఎన్నికల్లో బీసీలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రామారావు, ఎండి కమల్ పాషా,కిష్టారం ఉప సర్పంచ్ ధనుంజయ్, చిన్నంశెట్టి శ్రీనివాసరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా పాదయాత్ర



**ఎర్రుపాలెం, అక్టోబర్ 1(మనం న్యూస్):** చంద్రబాబు నాయుడు అక్రమ కు నిరసనగా ఆయనపై పెట్టిన కేసులు వెంటనే రద్దు చేయాలంటూ ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మర్సుమల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,అభిమానులు పెద్ద ఎత్తున జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకు పాదయాత్ర చేశారు.సైకో పోవాలి,సైకిల్ రావాలి, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, ఎన్టీఆర్ అమర్ హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.వారికి ఎర్రుపాలెం మండల పార్టీ అధ్యక్షుడు దోమందుల సామేలు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం నాయకులు,జమలాపురం గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు సంఘీభావం తెలిపి వారికి మంచి నీరు,ఫలహారంలు అందించారు.ఈ కార్యక్రమంలో మురుసుమల్లి గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు గురజాల శ్రీనివాసరావు,మోతల వెంకట సుబ్బారావు, కళ్యాణం సాంబశివరావు, గొల్లపూడి సాయిరాం, బోజెండ్ల కోటేశ్వరరావు, బోయపాటి పెద్దబ్బాయి, జవ్వాది శివ,కిలారు మల్లేశ్వరి,భోజళ్ళ లక్ష్మి, సిరివల్ల వెంకట కోటేశ్వరరావు,సగ్గుర్తి మురళి,వాసిరెడ్డి శివకుమారి,దోమందుల ఎలిజిబెత్ రాణి, వీరమాచినేని వెంకట కృష్ణారావు,నన్నపనేని రామారావు,ఎర్రగుంట శ్రీనివాసరావు,రాజా,ఎల్ పూర్ణ చంద్రారెడ్డి, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో శ్రమదాన కార్యక్రమం



**ఏన్కూరు, అక్టోబర్ 1(మనం న్యూస్)**: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గాంధీ జయంతిని(అక్టోబర్ 2) పురస్కరించుకొని ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు స్వచ్ఛభారత్(గ్రామీణ్) ఆధ్వర్యంలో స్వచ్ఛత కోసం మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, సర్పంచ్ చిర్రా రుక్మిణి, దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ, ఉప సర్పంచ్ వేముల రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సత్తుపల్లి అక్టోబర్ 01(మనం న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా దళిత కుటుంబాలు అందరికీ దళిత బంధు పథకం అమలపరుస్తానని హామీ ఇచ్చి గంటల వ్యవధిలోనే జీవో జారీ చేయడంపై హర్షిస్తూ కొత్తూరు గ్రామంలో దళితులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పుష్పాభిషేకంతోపాటు పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు గ్రామ సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామంలో సుమారు 50 కుటుంబాల దళితులు హర్షం వ్యక్తం చేసి కెసిఆర్, కేటీఆర్ ,ఎమ్మెల్యే సండ్రకు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి

-- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**కారేపల్లి, అక్టోబర్ 1 (మన న్యూస్):** సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని అప్పుడే భవిష్యత్తు తరాలకి మెరుగైన స్వచ్ఛమైన సమాజాన్ని అందించడం జరుగుతుందని సింగరేణి సర్పంచ్ ఆదేర్ల స్రవంతి, మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపులో భాగంగా ఆదివారం కారేపల్లిలోని ప్రధాన రహదారుల వెంట స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది పంచాయతీ కార్మికులకు మాత్రమే చెందినది కాదని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసుకుంటే గ్రామమే స్వచ్ఛంగా తయారవుతుందన్నారు. విషయాన్ని మరిచిపోయి పంచాయతీ వాళ్ళు శుభ్రం చేస్తారులే అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే తరాలకు జీవన విధానానికి అవకాశం లేని వాతావరణాన్ని సృష్టించిన వారు అవుతారన్నారు. ప్లాస్టిక్ ని నిర్మూలించాలని, అనవసరంగా వాతావరణ కాలుష్యానికి కారణం కావద్దన్నారు.



ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, దిశా కమిటీ సభ్యులు బానోత్ కుమార్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, తోడిదల గూడెం ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమా శంకర్, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నిజాయితీ కార్యదర్శి యాక లక్ష్మి, నాయకులు తోటకూరి పిచ్చయ్య, షఫీ, బోళ్ల రామస్వామి, జూపల్లి కృష్ణ, జూపల్లి రాము, కో ఆప్షన్ సభ్యులు ఎండి అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘స్వచ్ఛత హీ సేవా‘ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం

సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ

**మధిర, అక్టోబర్ 1 ( మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామం లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ పిలుపు మేరకు గ్రామ ప్రజలు శ్రమదానం లో పాల్గొన్ని తమ ప్రాంతాలను పరిసరాలను పరిశుభ్రం చేశారు.స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ లో గ్రామని శుభ్రంగా ఉంచుతాము అని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్ కి అందిస్తామని మరుగుదొడ్లను ఉపయోగిస్తామని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ గ్రామ ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని చిరునవ్వు తో పలకరిస్తూ సమస్యలు తీరుస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంభంపాటి చిట్టి బాబు, డీలర్ మీనుగు శంకర్ , పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ , పంచాయతీ సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# దళిత బంధు పేరుతో మరో మారు మోసం

## సత్తుపల్లి మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఖండన



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 1 ( మనం న్యూస్ )** :ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నందు విలేకరుల సమావేశంలో సత్తుపల్లి మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు.. శివా వేణు, కొ౦రపాటి సాల్మన్ రాజ్, గోళ్ళ అప్పారావు మాట్లాడుతూ.... శనివారం సత్తుపల్లి పట్టణంలో జరిగినటువంటి టిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు దళితులందరికీ దళిత బంధు ఇస్తామని ప్రకటించారు. గతంలో హుజురాబాద్ ఎన్నికల్లో నాటి దళితుల ఓట్ల కోసం దళిత బందు పథకం ప్రవేశపెట్టి తెలంగాణలోని దళితులందరికీ దళితబంధుని ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ నేటికీ కూడా ఆ హామీ నెరవేర్చలేదు ఇది కూడా గతంలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమిలాంటి మోసపూరిత హమీనే. ఇప్పుడు మరోసారి దళితులందరికీ దళితబంధు పేరు చెప్పి మోసం చేయడం కొరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమైందని దళితులైన మాల, మాదిగ ప్రజలు కేటీఆర్ గారడీమాటలు నమ్మే అంత పిచ్చి వాళ్ళు కాదు. రానున్న ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ని చిత్తుచిత్తుగా ఓడించడానికి దళితులందరూ కంకణబద్ధులై ఉన్నారని తెలియజేస్తున్నాం అన్నారు.గత మూడు పర్యాయాలు దళితుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ఏనాడు కూడా దళితులకు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో అవకాశం కల్పించకుండా దూరంగా ఉంచడంతో పాటు వారిని అణగదొక్కే ప్రయత్నం చేశారు అలాగే ఎన్నికల సమయంలో కపటప్రేమ చూపిస్తూ మొసలికన్నీరు కారుస్తున్నారు అన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర కుట్రపన్ని దళితుల ఓట్లు కొల్లగొట్టడానికి అమలుకి సాధ్యం కానీ మోసపూరిత హామీలతో సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని నియోజకవర్గంలోని ప్రతి దళితుడు గమనించాలిఅన్నారు. దీనిని దళితులపై చిన్న చూపుగా ప్రతి ఒక్కరూ భావించాలి.సత్తుపల్లిలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రాజ్యాంగబద్ధంగా ఒక దళితుడికి రావాల్సి ఉండగా గత 6 నెలలుగా దానిని పెండింగ్లో పెట్టి రాజకీయంగా దళితజాతిని ఎదగనీయకుండా తొక్కిపట్టి ఉంచడానికి గల కారణం ఏమిటో ఎమ్మెల్యే ప్రజలకు వివరించాలి అన్నారు. ప్రియమైన దళిత సోదరులారా ఒక్కసారి మీరు ఆలోచించండి ...3 లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వండి మహాప్రభో అని సీఎం కేసీఆర్ ని కొన్ని వందలసార్లు మొత్తుకున్న... ఒక్కో గ్రామానికి 10 నుంచి 20 ఇళ్లు మాత్రమే ఇచ్చిన ఈ ప్రభుత్వం నియోజకవర్గంలో ఉన్న 34,500 పైచిలుకు ఉన్న దళిత కుటుంబాలకి దళిత బంధు ఇస్తామంటే మనం ఎలా నమ్మాలో ఒక్కసారి ప్రజలు ఆలోచించండి అన్నారు. ఇది కేవలం రాబోయే ఎన్నికల్లో సత్తుపల్లిలో ఓటమి భయం పట్టుకున్న సండ్ర వెంకట వీరయ్య మరలా మరోసారి సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న మాల, మాదిగ సోదరులను మోసం చేయడంలో భాగంగానే శనివారం కేటీఆర్ తో అలా చెప్పించి, ఎందుకు పనికిరాని ఒక జీవో కాపీని సోషల్ మీడియాలో పెట్టి వైరల్ చేస్తున్నారు ఇది మనం గుర్తుంచుకోవాలి అన్నారు సత్తుపల్లి నియోజకవర్గ దళితబిడ్డలు చైతన్యవంతులు, విజ్ఞులు అటువంటి వారి ముందు మీ ఆటలు సాగవు అని అన్నారు. ఈ సమావేశంలో శివా వేణు సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొ౦రపాటి సాల్మన్ రాజ్, సత్తుపల్లి పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అలావత్ వెంకటేశ్వరరావు ఎస్టీ సెల్ అధ్యక్షులు, కాలం కృష్ణ సత్తుపల్లి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్. కృష్ణకుమారి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, కనపర్తి కుమారి, సత్తుపల్లి మండల మహిళా సంఘం అధ్యక్షురాలు దొంతు సరోజిని సత్తుపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు, పొదిలి శ్రీనివాసరావు బీసీ సెల్ అధ్యక్షులు, తోట రాజేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. బీసీ సెల్ రాయల కోటేశ్వరావు, వెలిశాలి వెంకటాచారి, శివ బాబురావు. రంగు ఆదినారాయణ, ధారావత్ రామారావు పాల్గొనినారు.

# 1989–92 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మధిర, అక్టోబర్ 1 ( మనం న్యూస్):** మధిర ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు 1989–92 సంవత్సరంలో బీఏ, బీకాం బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థులు గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక రెడ్డి గార్డెన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం జంగా రామకృష్ణ ,వెల్లివేల శ్రీధర్, శివరామకృష్ణమూర్తి, పత్తిపాటి శ్రీనివాసరావు, పైడిపల్లి శ్రీనివాసరావు, నాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ కు సంబంధించిన వారు పాల్గొని తమ యొక్క యోగక్షేమాలను అడిగి ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆ తర్వాత పలువురు మాట్లాడుతూ ఆత్మీయ మన పూర్వక విద్యార్థుల సమ్మేళనానికి విచ్చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మన స్నేహం అమోఘం, మన కలయిక అద్భుతం అని, ఈ ఆత్మీయ సమ్మేళనం మన మనస్సులలో చెరగని ముద్ర వేస్తుందని, 30 సంవత్సరాల అనంతరం ఈ ఆప్యాయ అనురాగం మరి ఎక్కడ దొరకదని అన్నారు. విద్యార్థి దశలో ఉన్న మధుర జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ... జీవన పోరాటంలో వివిధ వృత్తులలో నిమగ్నమైన వారందరికీ ఈ ఆత్మీయ సమ్మేళనం ఎడారిలో ఒయాసిస్ లాంటిదని వారు కొనియాడారు. కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ వృత్తుల్లో ఉన్న వారందరూ పాల్గొని వారి వారి అనుభవాలు పంచుకుంటూ గత స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు.

7

# వేల్పుల సునీత మృతి బాధాకరం

## – సంస్మరణ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 1(మనం న్యూస్):** చిన్న వయసులో అనారోగ్యంతో కామ్రేడ్ వేల్పుల సునీత మృతి చెందడం బాధాకరమని జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంఏదులాపురం గ్రామంలో సంస్మరణ సభను వెన్నం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సునీత చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సునీత మృతి కుటుంబానికి, పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి దండి సురేష్, వ్యవసాయ సంఘం నాయకులు తాటి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు మిడకంటి వెంకటరెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, ఓరుగంటి శేషగిరి రావు, జిల్లా అఖిలఈ యువజన సంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, గణపారపు ఉపేందర్,అఐఖీఇ జిల్లా సమితి సభ్యులు నాయకులు అనుముల నరేందర్ రెడ్డి, మేళ్లచేర్వు గురవయ్య, ఇఖఇ రూరల్ మండల కార్యదర్శి పుచ్చకాయలు సుధాకర్, మండల నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, గణపారపు నాగయ్య, మండల అఖిలఈ నాయకులు మెల్లచెర్వు సాయి, మాజీ ఇఖీఇ మేళ్లచెరువు వీరబాబు, సీనియర్ నాయకులు పోన్నేకంటి రామకృష్ణ, ఎదులాపురం సహాయ కార్యదర్శులు దొంతగాని వెంకన్న, మేళ్లచెరువు రవి, యాదవ సంఘం నాయకులు మార్గం లింగయ్య, బద్దల బోర్రయ్య, పార్టీ కార్యకర్తలు మేళ్ళచెరువు వెంకన్న, ఏపూరి పెద్ద గోపి, ఏపూరి చిన్న గోపి, పొన్నేకంటే అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛత సేవలో మాదారం సర్పంచ్



**కారేపల్లి రూరల్, అక్టోబర్ 1 (మన న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామ పంచాయతీలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు చేపట్టిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర్ నరేష్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి, కార్మికులు, డ్వాక్రా సంఘాల సహాయంతో ఒక గంట సేపు శ్రమదానం ద్వారా బీసీ కాలనీ, పంచాయతీ కార్యాలయం, రామాలయం సెంటర్, పశువైద్యశాల, వాటర్ ట్యాంకీల వద్ద పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టుపక్కల శ్రమదానం చేయడం వల్ల గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటంతో పాటు గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, వివోఏ కుర్రా శ్రీనివాసరావు, అప్పారావు, పంచాయతీ సిబ్బంది వెంకన్న, నాగేశ్వరరావు, డ్వాక్రా సంఘాల మహిళలు శారదా తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులలో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 1 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ బూతులలో 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు అంగ వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకర్యాలు ఉంటాయని తిరుమలాయపాలెం తహసిల్దార్ పిల్లి రామ్ ప్రసాద్ అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు తిరుమలాయపాలెం హైస్కూల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పిల్లి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కల్పించారు . ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును ఎన్నికల్లో వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు సూపర్వైజర్ లక్ష్మణ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు లహరి వీరయ్య బి ఎల్ వో గీత రెవిన్యూ సిబ్బంది అజీజ్ వార్డ్ మెంబర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో సీపీఐ శ్రమదానం



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 1(మనం న్యూస్):** :ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలోని హనుమాన్ టెంపుల్, ముత్యాలమ్మ తల్లి ఆలయాల వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేశారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బట్ట బాబు, మారుతి ఉప్పలయ్య, అంగడాల శ్రీను, సీనియర్ నాయకులు మాదాల తిరపయ్య, మారుతి వీరస్వామి, యాట చిన్న సంగయ్య, నారా చిన్న వెంకట రాములు ,ఉప్పలయ్య ,సారిక శ్రీను, సత్తి మల్లికార్జున్, మారుతి హరి ,పాశం మల్లయ్య, పల్లెబోయిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బడుగు బలహీనులు స్వేచ్ఛ జీవితానికి భారత రాజ్యాంగమే

## .. ఖమ్మం 43వ డివిజన్ కార్పొరేటర్ బిజీ క్లైమేట్

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 1 (మనం న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆస్యాజ్యోతి భారత సమాజానికి దిక్సూచి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చిలక బత్తిని కనకయ్య అధ్యక్షతన లో ముఖ్య అతిథులుగా హాజరైన విగ్రహ దాత, బిజి క్లెమెంట్ పాల్గొని ముందుగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కడు నిరుపేద కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ ఎన్నో కష్టాలు ఎదుర్కొని నిద్రలే రాత్రులు గడుపుతూ పస్తులు ఉంటూ ఒక విద్య ద్వారానే పేదలకు న్యాయం జరుగుద్దనే దురద సంకల్పంతో కష్టపడి చదివి భారత రాజ్యాంగానికి అధ్యక్షుడిగా ఉండిచేసినటువంటి పోరాటాలను త్యాగాలను ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగానికి అధ్యక్షుడు కాకపోతే బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు అగమ్య గోచరంగా చీకటి బ్రతుకులు బ్రతకాల్సి వచ్చేదని అన్నారు. అంబేద్కర్ లేకుంటే నూతన భారతదేశ నిర్మాణం జరిగేది కాదని దేశ ప్రజలకు ప్రాథమిక హక్కులు విధులు రాజ్యాంగబద్ధం చేసింది అంబేద్కర్ అని గుర్తు చేస్తున్నారు. నేటి యువతరానికి అనేక సూచనలు సలహాలు సూచించారు అంబేద్కర్ చేసిన పోరాటాలు త్యాగాలు ఉద్యమాలు తన అనుభవించిన పేదరీకాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సింగరేణి కాంగ్రెస్ జనరల్ మేనేజర్ ఎస్ వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ బండ్ల విజయ సురేష్ ఎంపీటీసీ ఎర్ర పుష్పలత పాపిరెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి సాలే



ఉపేందర్ స్థల దాత రావుల అచ్చయ్య రావుల వెంకటరామిరెడ్డి ముదిరెడ్డి లచ్చిరెడ్డి యూనిట్ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్ జిల్లా కార్యదర్శి ఉమ్మడి కనకరాజు గుల గట్టు ఎల్లయ్య రిటైర్డ్ లెక్చరర్ సుఖ భోగి కోటేశ్వరరావు ఎన్ ఎస్ కెనాల్ రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ మేడికొండ శౌరి చిలక బత్తిని దేవయ్య చిలకపత్తిని రమేష్ జూగుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 'బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు పేద, మధ్య తరగతి కి ఓ వరం

– ఈ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

–బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్

**బోనకల్, అక్టోబర్ 1(మనం న్యూస్) :** బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఓ వరమని బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్స్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు విజయవంతంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో చాలా మంది అనేక ఆరోగ్య సమస్యల బాధపడుతున్నారన్నారు. మనం తీసుకునే ఆహారం పాటించే జీవనశైలి ఇలా కారణం ఏదైనా రకరకాల జబ్బుల బారిన పడుతున్నారన్నారు. వీటిలో ఎక్కువగా వయస్సుతో సంబంధం లేకుండా బిపి, షుగర్ సమస్యలు అత్యధిక మందిని వేధిస్తున్నాయన్నారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును రూపొందించి గత రెండున్నర ఏళ్లుగా మండల ప్రజలకు వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఈ ప్రత్యేక క్యాంపు ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రముఖ జనరల్ వైద్యులు రాజ్ కుమార్, సాయి కుమార్ లు మాట్లాడుతూ.. దేశంలో 11.4 శాతం మంది షుగర్, 35.5 శాతం మంది రక్తపోటు బాధపడుతున్నారని తెలిపారు. వీటిని అదుపులో ఉంచుకోవడానికి నిత్యం మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ఈ మందులు ఖర్చు నెలకు రూ.1,000 నుండి రూ.5 వేలు పైగా ఉంటుందని, ఈ ఖర్చును సామాన్య ప్రజలు భరించలేకున్నారన్నారు. ఈ నేపథ్యంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడం



అభినందనీయమన్నారు. వైద్యులు రాజ్ కుమార్, సాయి కుమార్ లు వైద్యసేవలు అందించగా, క్యాంపు నిర్వాహకులు ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాద్, యంగల గిరి లు క్యాంపును నిర్వహించారు. వీటితో పాటు కంటి వైద్యులు ఎస్ శ్రీకాంత్ కంటి పరీక్షలు నిర్వహించి, అతి తక్కువ ధరకే కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఏలూరి పూర్ణ చంద్, ఆకెన వెంకటేశ్వర్లు, ఆకెన రేణుక పాల్గొన్నారు.

## టిఎల్ పేటలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం



**ఏన్కూరు, అక్టోబర్ 1(మనం న్యూస్):** మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో ఆదివారం రాత్రి గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. టిఎల్ పేట బైపాస్ రోడ్డు సమీపంలో కొలువుదీరిన గణనాథునికి 13 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశారు. బాణాసంచా కాలుస్తూ, నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని యువకులు, మహిళలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. జై గణేష్ మహారాజ్ కి జై, గణపతి బప్పా మోరియా, జై జై గణేశా బై బై గణేశ అంటూ నిమజ్జనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరవింద్ యూత్ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మల వర్గీయుల మూకుమ్మడి రాజీనామాలు



**సత్తుపల్లి అక్టోబర్ 1(మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ ఆదివారం సాయంత్రం మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్గీయులు వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, మండలాలకు చెందిన సుమారు 300 మంది పైగా కార్యకర్తలు నాయకులు మూకుమ్మడిగా బీ ఆర్ ఎస్ పార్టీకి రాజకీయాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుమ్మల వెంటే మా ప్రయాణం అని సత్తుపల్లి నియోజకవర్గం ఎవరికి కేటాయించిన వారి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వెచ్చా రాంప్రసాద్, సొసైటీ ఛైర్మన్ దిరిశాల నరసింహారావు, నాయకులు గాదె సత్యం, కొత్తూరు ప్రభాకరరావు, డా.నరసింహారావు, చల్లగుళ్ల నరసింహారావు, బండి గుర్నాధరెడ్డి, పోట్రు సత్యం, రాచూరి గంగరాజు, సీతారామారావు, గొర్ల రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, కొప్పుల ప్రవీణ్, కిలారి వెంకటేశ్వరరావు, అంజిరెడ్డి, జగన్నాధం, వెల్ది జగన్మోహనరావు, కోటేశ్వరరావు, రవి, సాంబయ్య, కరుణాకర్, వెంకటయ్య, షరీఫ్, కృష్ణారావు, నాగబాబు, ప్రభాకరరావు, ములకలపాటి విష్ణు, దేవగిరి అప్పిరెడ్డి, మధు, పుసులూరి హనుమంతు తదితరులు వారిలో ఉన్నారు.

## ఆడేపు వెంకయ్య పార్థిక దేహానికి నివాళులర్పించిన ఎంపీపీ



**కూసుమంచి ,అక్టోబర్ 1 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన ఆడపు వెంకయ్య అనారోగ్యంతో మృతి చెందటం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ గట్టుసింగారంలోని వారి నివాసానికి వెళ్లి ఆడెపు వెంకయ్య పార్థికదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చాట్ల పరశురాం, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఆలీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ వాకా సుధారాణి ,మాజీ సర్పంచ్ ఎల్లంపల్లి కోటేశ్వరరావు, వార్డు సభ్యులు పెరుగు సైదా బాబు ,ఆడెపు వీరస్వామి, పెండ్యాల ఉదయభాస్కర్, ఆడెపు వీరభద్రం ,ఆడపు శ్రీను ,ఆడపు ఉపేందర్ ,ఆడెపు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గట్ల తగాదాలో వ్యక్తిపై కేసు నమోదు

**కారేపల్లి, అక్టోబర్ 1 (మన న్యూస్);** గేట్లు తగాదాలో ఆదివారం వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. మండల పరిధిలోని గేటురేలకాలపల్లి గ్రామానికి చెందిన బానోతు రవి, నాగేశ్వరరావు పక్క పక్కన చేను కలిగి వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారు. ఈ క్రమంలో పక్క చేనులో ఉన్న బానోతు రవి తమ మిరప మొక్కలు ధ్వంసం చేశారు అనే నెపంతో రవి పై బానోతు నాగేశ్వరరావు దాడి చేశారు. భానోత్ రవి ఫిర్యాదు మేరకు నాగేశ్వరరావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ప్రతి పౌరుడు ఓటును సద్వినియోగం చేసుకోవాలి



**మధిర, అక్టోబర్ 1 ( మనం న్యూస్) :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని, ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి, జి.గణేష్ ఆదివారం మధిర తాసీల్దార్ కార్యాలయంలో, స్థానిక వయో వృద్ధులతో సమావేశమై, 'క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం' గురించి వివరించారు. ఏవిధమైన ప్రలోభాలకు, వత్తిడులకు, గురి కాకుండా, తమ ఓటును, చట్టబద్ధంగా వినియోగించుకోవాలని కోరారు. ఓటు వేసే నిమిత్తం, శారీరక అస్వస్థత వలన పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని వారి కోసం పోస్టల్ బాలెట్ సౌకర్యం ఉందని, అందుకు గాను, సంబంధిత ఓటర్, ముందుగా, నిర్ణీత నమూనాలో పోలీస్ వారి ద్వారా, రెవిన్యూ వారికి, దరఖాస్తు చేసుకున్నచో, పోస్టల్ బాలెట్ సౌకర్యం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. నిబద్ధత లేని వారికి, ఓటు వేస్తే, సమాజ అభివృద్ధి కుంటుపడి, ముందు తరాల భవిష్యత్తు అంధకార బంధురం అవుతుందని, వివేకవంతులు, అనుభవజ్ఞులు ఐన, వయోవృద్ధులు, తమ ఓటును సద్వినియోగం చేసుకోవటమే కాక, ముందుతరాలకు మార్గదర్శకులుగా మెలగాలని కోరారు. సమావేశానికి హాజరైన, వయోవృద్ధు లందరనూ, శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణా వయోవృద్ధుల సమాఖ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాధవరపు నాగేశ్వరరావు, తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు, విశ్రాంత ప్రిన్సిపాల్ పైడిపల్లి సత్యనారాయణ, ప్రసంగించారు. సంఘ నాయకులు, లక్ష్మీ నరసింహారావు, గురవయ్య, వీరభద్రరావు, పురుషోత్తం, పుల్లారావు, లక్ష్మీపతిరావు, వెంకటనారాయణ, పద్మావతి, విజయలక్ష్మి తదితరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ, ఆశా,మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్ల ను ప్రభుత్వం వెంటనే పరిష్కరిచాలి: సిపిఎం నేత ఏ జే రమేష్

**ఇల్లందు అక్టోబర్ 01 (మనం న్యూస్) :** ఇల్లందు సిఐటియు కార్యాలయంలో ఆదివారం జిల్లా కార్యదర్శి సుల్తానా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ జె రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా ఉన్న స్కీమ్ వర్కర్లు అంగన్వాడీ లు గత నెల11నుండి,అషాలు ఏడు రోజులుగా,మధ్యాహ్న భోజన కార్మికులు గత నాలుగు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారికి కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని పీ ఎఫ్, ఈ ఎస్ ఐ,ఇన్సూరెన్స్, రిటైర్ మెంట్ బెనిఫిట్ గ్రాడ్యుటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరడం నేరమా? అని ప్రభుత్వాన్ని,మంత్రులను ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కి 4 లక్షలు,మంత్రులకు 3లక్షల యాభై వేలు, ఎమ్మెల్యే లు రెండున్నర లక్షలు వేతనాలు తీసుకుంటున్నారు. కానీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అమలు చేస్తున్న స్కీం వర్కర్లకుకనీస వేతనం ఎందుకు ఇవ్వరని అయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుల్తానా, సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, ఈసం వెంకటమ్మ, కే మరియా ఫాతిమా, ఏఐటీయుసి మమత, నాగలక్ష్మి, వసంత,లు దేవేంద్ర,అరుణ, ఆశా నేతలు చీమల రమణ



చంద్రకళ, జీ ఉమాదేవి, డి సునిత,మల్లేశ్వరి, లక్ష్మి కరుణ అరుణ,చుంచు విజయ,మధ్యాహ్న భోజన కార్మిక నేతలు.కుమారి, యాదమ్మ, సరిత,విజయ, లక్ష్మి, పద్మ,సీఐటీయూ జిల్లా నాయకులు కూకట్ల శంకర్, మన్యం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు...

# ఏఐటియుసి ఆధ్వర్యంలో పెయింటర్ల సమావేశం

**దమ్మపేట, అక్టోబర్ 1(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో ఏఐటియుసి అనుబంధ హౌస్ పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెయింటర్స్ సర్వసభ్య సమావేశంఆదివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో జరిగింది. మండలంలోని సుమారు 60 మంది పెయింటింగ్ కార్మికులు పాల్గొన్నారు. కోయాలంపాటి వెంకటేశ్వరవు అధ్యక్షతన సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, ఏఐసీటియు నాయకులు బెజవాడ రాము, తంగేళ్లమూడి శివకృష్ణ మాట్లాడుతూ పెయింటర్స్ అందరూ కూడా ఐక్యమత్యంతో ఉండాలని, ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని, అదేవిధంగా కార్మికుల్లో ఉన్నటువంటి దళితులు అందరికీ కూడా దళిత బంధు ఇవ్వాలి అని, పెయింటర్స్ ఎవరైనా ప్రమాదం జరిగి చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అంగవైకల్యం జరిగితే 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ చేశారు. అందరికీ ఇళ్లు, ఇళ్లస్థలాలు, రేషన్కార్డులు ఇవ్వాలన్నారు. అనంతరం 11 మందితో కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా సున్నం వినోద్ ,కార్యదర్శి గా కోయాలంపాటి వెంకటేశ్వరవు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో



మంగళగిరి శ్రీను,పునమినేని సర్వేశ్వరవు,నడ్డి సత్యనారాయణ , నాగేశ్వరరావు, కోటి ,మాధవరావు ,శ్రీను ,మరియు తదితర పెయింటర్స్ పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి బారీ చేరికలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 1 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం లో గల మండల జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు సమక్షంలో నకిరి పేట గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సుమారు 100 కుటుంబాలు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమం లో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, గ్రామ పెద్దలు పేరం బలిరెడ్డి, సారపాక టౌన్ ప్రెసిడెంట్ శ్రీను, టౌన్ యూత్ అధ్యక్షులు సోమలక్ష్మి చైతన్య రెడ్డి,



ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, మండల మహిళా అధ్యక్షురాలు ఎల్లంకి లలిత, కోయగూడెం సర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, మండల్ నాయకులు బిట్రా సాయి బాబా, నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి దాసరి వెంకటరమణనకిరిపేట బొల్ల వెంకన్న, బానోత్ కృష్ణ, కేలవత్ శివ, తాటి ఎర్రయ్య, తాటి సారయ్య, వర్స భద్రయ్య, మడకం భద్రయ్య, గడ్డం ఎర్రయ్యగోపాలపురం కట్టం బాబురావు, తాటి రాము, సొందె రాము, కోర్స పెద్ది రాజుఎద్దల చెరువు చంద్రయ్య, రామేష్బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు మాతృమూర్తి మృతి

**వారి మృతికి సంతాపం తెలుపుతూ నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు**

**మధిర, అక్టోబర్ 1(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తల్లి కరుణమ్మ ఆదివారం మృతి చెందారు. వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ , ఎంపి నామా నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ తాత మధుసూదన్ , వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ , బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజక వర్గ అభ్యర్థి మదన్ లాల్ ,ఖమ్మం మేయర్ నీరజ , రైతు బంధు జిల్లా అద్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు , ఆర్జెవి క్రిష్ణ ,పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు సంతాపాన్ని తెలియజేశారు.



# లయన్స్ క్లబ్బు చేస్తున్న సేవలు అభినందనీయం

**ఎమ్మెల్యే మెచ్చా**



**దమ్మపేట, అక్టోబర్ 1(మనం న్యూస్) :** వైరా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను అమోఘం అని, కంటి హాస్పిటల్ నిర్మించి ఎంతోమంది పేదవారికి సేవలందించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు పేర్కొన్నారు. దమ్మపేట లొ కంటి పరీక్షలు కేంద్రం ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎంతోమందికి సేవలు అందించిన లయన్స్ క్లబ్ ను ప్రత్యేకంగా అభినందించారు. దమ్మపేటలో కంటి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల గ్రామాలన్నిటికీ మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. నిర్వహికులు ఉంద్రు శామ్ బాబు దంపతులకు అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ సిహెచ్ శివప్రసాద్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ దారా కృష్ణారావు జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ సాతులూరి సత్యనారాయణ రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ జోన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి రీజన్ చైర్మన్ చలపతిరావు డాక్టర్ కృష్ణ చైతన్య జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున దమ్మపేట సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ యుగంధర్గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు ఉంద్ర వరలక్ష్మి కిషన్ రాయ్ లయన్స్ తోటకూర శ్రీకాంత్ వుయ్యూరు రామకృష్ణ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు కొమ్మినేని శివ ప్రసాద్ రీజియన్ చైర్మెన్ చలపతిరావు లయన్స్ జిల్లా పితాని సత్యనారాయణ జంగా సత్యనారాయణ దొడ్డా కృష్ణయ్య పెనుగొండ రమేష్ ఏపూరి రాజారావు రీజియన్ 3 సెక్రటరీ వై.బుచ్చిరామారావు జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే సండ్ర,చిత్రపటానికి పాలాభిషేకం



**సత్తుపల్లి అక్టోబర్ 1(మనం న్యూస్) :** సత్తుపల్లి మండల పరిధిలోని సదాశివుని పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని నిన్నటి సత్తుపల్లి సభలో సత్తుపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా దళిత కుటుంబాలు అందరికీ దళిత బంధు పథకం అమలపరుస్తానని హామీ ఇచ్చి గంటల వ్యవధిలోనే జీవో జారీ చేయడంపై హర్షిస్తూ కొత్తూరు గ్రామంలో దళితులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పుష్పాభిషేకంతోపాటు పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సదాశివుని పాలెంగ్రామ సర్పంచ్ తుంబురు సరస్వతి దామోదర్ రెడ్డి,, ఉప సర్పంచ్, కాలినేని వెంకటేశ్వరరావు ,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామంలో సుమారు 100 కుటుంబాల దళితులు హర్షం వ్యక్తం చేసి కెసిఆర్, కేటీఆర్ ,ఎమ్మెల్యే సండ్రకు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేమెచ్చా పర్యటన విజయవంతం చేయండి

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 1(మనం న్యూస్):** మండల పరిధిలోబిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్రావురేపు అనగా 02,10,2023,న, మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ బాలికలపాఠశాలలో చుట్టూ ప్రహరీ మరియు అదనపు గదుల



మంజూరైన సందర్భంగా, శంకుస్థాపన కార్యక్రమం కి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అత్యధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లిపెద లక్షణరావు, భూపతినరసింహారావు, చల్లా, రాంబాబు, పెదగండ్లపుల్లారావు, వడ్డేసత్యం ,కొండేటి, నరసింహారావు, బాణావతు, నాగరాజు, వడ్డేపల్లివెంకటేశ్వర్లు, కొత్తపల్లిలక్ష్మణరావు, తలారిశంకర్, శరబద్దీన్, యాదలజమలయ్య, సైదులు, పాష, పింగళిశ్రీను, బరగడసైదులు, మధు, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు

# బసప్ప క్యాంప్ బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ ఎన్నిక

**బూర్గంపహాడ్ అక్టోబర్ 1 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో గల బసప్ప క్యాంపులో గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలను ఈనెల 14వ తేదీ నుండి నిర్వహించనున్నారు అలాగే 15వ తారీఖు నుండి 24 వ తారీకు వరకు దసరా మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కమిటీని ఆదివారం గ్రామస్తులు అందరి సమక్షంలో ఎన్నిక జరిగింది.ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా టిప్పు సుల్తాన్ ఉపాధ్యక్షులుగా తోకల కృష్ణారెడ్డిప్రధాన కార్యదర్శిగా ఏ.వి రమణవర్కింగ్ ప్రెసిడెంట్ లుగా బలగాని సాంబశివ, హైదరాలి.ఈ సందర్భంగా ఎన్నికైన టిప్పు సుల్తాన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా బసప్ప క్యాంపు నందు బతుకమ్మ దసరా ఉత్సవాలు సందడిగా కలిసిమెలిసి చేసుకున్నట్లుగా తెలియజేశారు.ప్రధాన కార్యదర్శి ఏవి రమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బసప్ప క్యాంపులో శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటే విధంగా ఘనంగా ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ సంవత్సరం కూడా వినూత్న రీతిలో ఉత్సవాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.బసప్ప క్యాంప్ ఉత్సవాలకు మండల వ్యాప్తంగా దాతలు ఎంతోమంది ప్రతి సంవత్సరం సహకారం అందిస్తున్నారని ఈ సంవత్సరం కూడా అందరి సహకారం అందించి ఉత్సవాలు విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించాలని కోరారు...బసప్ప క్యాంపులో మహిళలందరూ కలిసి ఏకతాటిపై బతుకమ్మ దసరా సంబరాలు జరగటానికి



ఎంతో కృషి చేస్తారని కమిటీ సభ్యులు వారిని కొనియాడారు...ఈ కార్యక్రమంలో డొంకన లక్ష్మీనారాయణ ,మాదాబత్తుల రాము, పరమేష్, పురుషోత్తం, ఆదినారాయణ ,అశోక్,సుజాత, మహేష్ ,వాసు,అమాన్, రాజీ, నాగలక్ష్మి, లకుమాదేవి, దుర్గ రాజేశ్వరి, స్రవంతి ,లత, దేవి ,శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరుగా నమోదైన వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

## – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 1 (మనంప్రతినిధి):** ఓటరుగా నమోదైన వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ రాంబాబు, స్వీప్ నోడల్ అధికారి డిఆర్డీఓ మధుసూదన్ రాజు తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో స్వీప్ కార్యక్రమాల్లో బాగంగా ఓటు హక్కు వినియోగంపై వయోవృద్ధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు వినియాగానికి వయోవృద్ధులకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. వీల్ ఛైర్లు, ర్యాంపులతో పాటు వేచియుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.మీతో పాటు మీ పిల్లలు, ఓటు హక్కు పొందిన మనుమలు, మనుమరాళ్ళతో కూడా ఓటు వేపించాలని చెప్పారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుని నూరు శాతం పోలింగ్ ప్రక్రియకు సహకరించాలని చెప్పారు. నూతన ఓటర్లు నమోదుకు ఫామ్ -6, ఓటర్ కార్డు లో సవరణలు కొరకు ఫారం 8 లలో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. ఓటర్ హెల్ప్ లైన్, ఎన్ వి ఎస్ పి యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు రచించిన ఓటరు




చైతన్య గీతాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, దివ్యాన్గుల నోడల్ అధికారి త్రినాథ్ బాబు, నోడల్ అధికారి స్వర్ణలత లేనీనా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యాటనకు ప్రతిపక్ష నాయకుల నిర్బంధం ప్రభుత్వం పిరికిపందచర్య

## అయ్యా ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పలేక కొడుకు గుండెల్లో భయం
## అందుకే ప్రతిపక్ష నాయకులను నిర్బంధించారు
## భద్రాచలం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్

**భద్రాచలం అక్టోబర్ 1 (మనం న్యూస్) :** మంత్రి కేటీఆర్ భద్రాచలం పర్యటనలో భాగంగా ప్రతిపక్ష ప్రజా సంఘ నాయకులను నిర్బంధించటాన్ని తీవ్రంగా ఖండిస్తూ భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఒక ప్రకటన విడుదల చేశారు.భద్రాచల ప్రాంతానికి సీఎం హోదాలో మంత్రి కేటీఆర్ తండ్రీ కేసీఆర్ ఇచ్చిన హామీల గురించి ప్రతిపక్ష నాయకులు నిలదీసి అడుగుతారు అనే భయంతోనే ప్రతిపక్ష నాయకులను అర్ధరాత్రి నుంచే వారు ఇళ్లల్లో దూరి మరీ పోలీసులు నిర్బంధించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో భద్రాచలం ఏ మంత్రి వచ్చినప్పుడు ప్రతిపక్ష నాయకుల నిర్బంధం భద్రాచలం చరిత్రలో జరగలేదు.కానీ తెలంగాణ ప్రజానీకం మొత్తం కొట్లాది పోరాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేవలం మంత్రి పర్యటనకే ప్రతిపక్ష నాయకులను నిర్బంధించడం జరుగుతుంది అంటే ఇది కేసీఆర్ నియంత పరిపాలనకు నిదర్శనం.ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సీఎం కేసీఆర్, మంత్రివర్గంలోని మంత్రులు టిఆర్ఎస్ నాయకులు హామీలకు కట్టుబడి ఉన్నాం అంటూ దయ్యాలు వేదాలు వల్లించినట్టు మాట్లాడుతున్నారు.భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి ఇచ్చిన 100 కోట్ల హామీని, గోదావరి వరదల నివారణ చర్యలకు ప్రకటించిన వెయ్యికోట్ల హామీని గాలికి వదిలేసి ఎన్నికల కోడ్ దగ్గర పడుతుండటంతో ఈసారి ఎలాగైనా భద్రాచలం ప్రజలను ఎలాగైనా మోసం చేసి ఓట్లు దండుకోవాలని ఉద్దేశంతో హడావిడి ఆర్భాటాలతో



మంత్రి కేటీఆర్ శంకుస్థాపనల కార్యక్రమాన్ని చేపడితే భద్రాచల సీతారామచంద్ర స్వామి బిఆర్ఎస్ మంత్రులు, నాయకుల నాటకాలకు భారీ వర్షంతో బుద్ధి చెప్పాడు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలోకి రావడం ఖాయమని, శ్రీరాముని ఆశీస్సులతో, ప్రజాబలంతో భద్రాచలం శాసనసభ్యునిగా గెలిచి పొదెం వీరయ్య భద్రాచలం రామాలయాన్ని, భద్రాచలం ప్రాంతాన్ని చేసి తీరుతారని ఆయన మాట్లాడారు.

# 'జనం కోసం జనసేన' ప్రోగ్రాం లో భాగంగా ఈ రోజు

**పాల్వంచ అక్టోబర్ 1 (మనం న్యూస్):** మండలం లోని నవభారత్ దగ్గర జగ్గూతండా లో పర్యటించి రోడ్లు వీధి లైట్లు మంచి నీటి సమస్య గురించి అడిగి తెలుసుకున్న కొత్తగూడెం జనసేన ఇంచార్జి వేముల కార్తిక్ అలాగే తక్షణమే అధికార పార్టీ వాళ్ళు కెసిఆర్ ఇటీవల కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీ కి ఇచ్చినవి 80 కోట్ల లో నుంచి జగ్గూతండా కి కూడా కొంతడబ్బులు కేటాయించి వారి సమస్యలు తీర్చాలి అని డిమాండ్ చేశారు...ఈ ప్రోగ్రాం లో పాల్వంచ మండలం సోషల్ మీడియా ఇంచార్జి షైక్ బాషా ,పాల్వంచ టౌన్ కమిటీ సభ్యులు శివ



## కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల మైనార్టీ పదవులు
### .. నియామక పత్రాలు అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 1 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం రైటర్ బస్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీ నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ భద్రాద్రి జిల్లా మైనార్టీ అధ్యక్షులు మైముద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ క్యార్యక్రమమంలో ఎడవల్లి కృష్ణ, మైముద్ ఖాన్ ల అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ పదవుల నియామక పత్రాలను అందజేశారు.కొత్తగూడెం పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ గా మహ్మద్ అక్బర్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులుగా మహ్మద్ పక్రొద్దీన్, కొత్తగూడెం టౌన్ మైనార్టీ సెక్రెటరీగా ఫైజుద్దిన్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అర్గానైజింగ్ సెక్రెటరీగా ఖాదర్ ను నియమిస్తూ నియామక పత్రాలను టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ జిల్లా మైనార్టీ అద్యక్షులు మైముద్ ఖాన్ లు అందజేశారు. ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు అలుపెరుగని శ్రమతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం మహ్మద్ అక్బర్, పక్రొద్దిన్, ఫైజుద్దిన్, ఖాదర్,లు మాట్లాడుతూ, తమ మీద విశ్వసంతో తమకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు డిసిసి అధ్యక్షులు పోడెం వీరయ్యకు, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకు,మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి కి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కు అదే విధంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ కి జిల్లా మైనార్టీ అధ్యక్షులు మైముద్ ఖాన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తమకు ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామని, కాంగ్రెస్ పార్టీ కోసం అను నిత్యం కార్యక్రమాలు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు గెలుపు దిశగా ముందుకు వెళతామని, పట్టణంలో మండలంలో మైనార్టీ సత్త చాటుతామని తెలిపారు. అనంతరం టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మైముద్ ఖాన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో బి బ్లాక్ డెలిగేట్ రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్ టియుసి సెక్రెటరీ జెలిల్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, నాగేశ్వరావు, మొద్దు శీను ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రేగా గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



**మణుగూరు అక్టోబర్ 1 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగా కాంతరావు ఆదేశాల మేరకు మల్లెపల్లి ఓసి లో విధులు నిర్వహిస్తున్నటు వంటి ఏ రిలే సాని డ్రైవర్స్ కార్మికులతో మీటింగ్ ఏర్పాటు చేశారు. అధ్యక్షులు తురక రామకోటి మాట్లాడుతూ ఇప్పటి వరకు మన ఓ బి యూనియన్ కి అండగా ఉండి కార్మికుల పక్షాన ఎంతో మేలు చేసారని ముందున్న ఎన్నికలలో భారీ మెజారిటీ తో గెలిపించు కొని మన అధ్యక్షులను మంత్రి గా చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమం లో మల్లె పెల్లి కే ఎల్ పి మహాలక్ష్మి కంపెనీ మధుబాబు, వైస్ ప్రెసిడెంట్ మాదేవి అశోక్ జాయింట్ సెక్రటరీ కనతాల మహేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తమ్మిశెట్టి లక్ష్మీనారాయణ ఫిట్ కమిటీ మెంబర్స్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమ్మె కు మద్దతు తెలిపిన బిఎస్పి నాయకులు

**ఇల్లందు, అక్టోబర్ 01 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలో ఆశా వర్కర్లు చేస్తున్న ఏడవ రోజు నిరవాదిక సమ్మెకు మద్దతు మద్దతు తెలిపిన బీఎస్పీ నాయకులు బాదావత్ ప్రతాప్. ఈ సందర్భంగా బిఎస్పి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బాధాత్ ప్రతాప్ మాట్లాడుతూ ఈ తల్లులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైన డిమాండ్లు అని అన్నారు. వారి డిమాండ్లు:. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి . పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా ఉద్యోగ భద్రత . సంక్షేమ పథకాలు కల్పించాలి . రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ లక్షలు చెల్లించాలి 5. 32 రకాల రిజిస్టర్లు ప్రభుత్వమే ఇవ్వాలి. జాబ్ కార్డు విడుదల చేయాలి . ఆశా వర్కర్ల ప్రసూతి సెలవులు కల్పించాలి. ఏఎన్ఎం, జి ఎన్ ఎం, పోస్టుల్లో అర్హులైన వాళ్లకి ప్రమోషన్ ఇవ్వాలిణ్ణ. హెల్త్ కార్డులు కల్పించాలి. వారు చేసే ఏ కార్యక్రమమైనా వారిలో అడుగులో అడుగు వేసి, వారికి వెన్ను దండుగా ఉంటామని సభాముఖంగా పేర్కొన్నారు. మన హక్కులు సాధించుకోవడానికి అసెంబ్లీ అయిన ముట్టడి చేయాలన్నారు. బహుజన రాజ్యంలో మన డిమాండ్లు నెరవేరి ప్రజలందరూ



ఉన్నతమైన ప్రమాణాలతో జీవనం గడుపుతారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లతా కుల కాంతారావు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు కిరణ్, అరుణ్, లోకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం పట్టణంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ సమావేశం

**భద్రాచలం అక్టోబర్ 1 (మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో ఇండస్ట్రియల్ ఏరియా లో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొనడం జరిగింది. డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ అనంగానే అతి సులభమైన పని కాదని, ఏ చిన్న తప్పిదం జరిగినా ప్రాణానికి హాని ఉంటుందని అన్నారు.యూనియన్ తరపున మీకు ఏ అవసరం ఉన్న నేను ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎలెక్ట్రిషన్స్ చేసే పని చాల ప్రాణహానికరమైనదని దాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వారికి ఆరోగ్యరీత్యా ఏవైనా సమస్యలు ఉంటే వారికీ హెల్త్ కార్డులు కూడా మంజూరు చేయడం జరిగింది. తదనంతరం యూనియన్ కమిటీ సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యక్షులు శేషగిరిరావు, ప్రసాద్,



రమేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీను, కృష్ణారెడ్డి యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితఉపాధి శిక్షణ తరగతులు ప్రారంభము

**ఇల్లందు :** సింగరేణి సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం వివిధ రకాల శిక్షణల కొరకు దరఖాస్తు చేసుకున్న125 మంది మహిళలకు శిక్షణా కార్యక్రమాన్ని 24 ఏరియాలోని సేవాసమితి శిక్షణ కేంద్రం లో జి.యం.జాన్ ఆనంద్ సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోని, స్వయం ఉపాది పొంది తమ కుటుంబాలను పోషించుకోవాలని, అలాగే మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని స్వయంఉపాధి కోసం సేవాసమితి అందిస్తున్న అవకాశాన్నివినియోగించుకోవాలని అన్నారు. జి.యం. జాన్ ఆనంద్ మాట్లాడుతూ మూడు నెలలు నిర్వహించే శిక్షణలకు తప్పక అందరు హాజరు కావాలని, ఈ సంవత్సరం సేవాసమితి ద్వారా మూడు టైలరింగ్ కోర్సులు, ఒక్క



మగ్గం కోర్స్, ఒక బ్యుటిషియన్ కోర్సు ద్వారా 125 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమమునకు డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, సేవా కార్యదర్శి విజయ, సులక్షణ, ట్రైనర్స్, సేవా సమితి సభ్యులు శిక్షకులు పాల్గొన్నారు.......

## ఇంటర్నేషనల్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ కి సన్మానం

**భద్రాచలం అక్టోబర్ 1 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలోవయోవృద్ధులు,స్త్రీ శిశు సంక్షేమ, జిల్లా అధికారిని శ్రీమతి వేల్పుల విజేత సబ్ కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం ఇతర జిల్లా అధికారులు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ను పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ను వై మంగయ్య గౌరవ అధ్యక్షులు, శ్రీమతి ఎస్ ఎల్ తాయారమ్మ లను ఘనంగా సాలువలతో బొకేలతో జిల్లా అధికారిని వేల్పుల విజేత సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఎక్కువ సంఖ్యలో పెన్షనర్లు వయోవృద్ధులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ నాయకులు కె ఎస్ ఎల్ వి ప్రసాద్. డి కృష్ణమూర్తి. మాదిరెడ్డి రామ్మోహనరావు. రాజబాబు, టి శివప్రసాద్, సుబ్బయ్య చౌదరి, అక్కయ్య, వి రాంబాబు, బి రాజు, నాళం



సత్యనారాయణ, బెల్లంకొండ హనుమంతరావు, ఎం వి ఎస్ఎస్ నారాయణ, ఆర్టీసీ పెన్షనర్లు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## తెలుగుదేశం పార్టీఐటిసి టిఎన్ టియుసి ఆధ్వర్యంలో మహిళా మణులతో మేము సైతం బాబు కోసం దీక్ష.

**బూర్గంపహాడ్ అక్టోబర్ 1 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం, ఐటిసి టిఎన్ టియుసి ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు గత 20 రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టిన విషయం విధితమే. అందులో భాగంగా 100 మంది కి పైగా మహిళలతో 'మేము సైతం బాబు కోసం' దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం అని , జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు ఐటిసి టిఎన్ టియుసి చైర్మన్ గల్లా నాగభూషయ్య ,అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ బూర్గంపహాడ్ తెలుగుదేశం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు , నెట్టెం భాస్కరరావు, కాకర్ల సత్యనారాయణ, కరి




రాజేంద్రప్రసాద్ తెలుగుదేశం పార్టీ మరియు ఐటీసీ టిఎన్ టియుసి అభిమానులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తార ప్రసాద్ దంపతులను సన్మానించిన జిల్లా సంక్షేమ అధికారి విజేత

**మణుగూరు అక్టోబర్ 1 (మనం న్యూస్)** : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా సంక్షేమ అధికారి విజేత అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా అడిషనల్, జాయింట్ కలెక్టర్ రాంబాబు హాజరయ్యారు. అమ్మ నాన్న వృద్ధాశ్రమం ను నెలకొల్పి నిర్వహిస్తూ వృద్ధుల ఆలనా పాలన చూస్తూ ఉన్న తార ప్రసాద్ దంపతులకు అడిషనల్ కలెక్టర్ రాంబాబు , జిల్లా సంక్షేమ అధికారిని విజేత చేతుల మీదుగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమ ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసే అవకాశం అమ్మ నాన్న వృద్ధాశ్రమం మణుగూరు నందు ఆశ్రయం పొందుతూ ఉన్న వృద్ధురాలు పెంచలమ్మ కి అందడం. నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ సభ్యులు, గ్రూప్ సభ్యులం ఆనందాన్ని వ్యక్త పరుస్తూ ఉన్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా లో వయో వృద్ధుల అసోసియేషన్ సభ్యులు, జిల్లాలో వృద్ధశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు,అధికారులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 1 (మనంప్రతినిధి)** :విధి నిర్వహణలో కొత్తగూడెంకు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మరణించడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ప్రమాదవశాత్తు మరణించిన కొత్తగూడెం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి స్వగృహానికి వెళ్లి హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి పార్థివ దేహానికి పూలమాలవేసి, ఘన నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి అంతిమయాత్రలో ఎమ్మెల్యే వనమా పాల్గొన్నారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంఎల్ఏ వనమా తెలిపారు.ఎమ్మెల్యే వనమా వెంట జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు పూర్ణ, కేకే శీను, మల్లెల ఉషారాణి, కూరపాటి సుధాకర్, వెంకట్ యాదవ్ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతికి ప్రభుత్వం భాద్యత వహించాలి

### ఘన నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 1 (మనంప్రతినిధి):** హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రుల భద్రాచలం పర్యటన సందర్బంగా బందోబస్తు విధులు నిర్వహిస్తూ ప్రమాద బారినపడి మృతి చెందిన శ్రీదేవి మృతదేహాన్ని ఆదివారం మేదరబస్తీలో సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, మృతురాలు శ్రీదేవి కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, కుటుంబానికి రూ.కోటి పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీదేవి మృతితో భద్రాచలం పుణ్యక్షేత్రంలో రక్షణ వ్యవస్థ డొల్లతనం బహిర్గతమైందన్నారు. భద్రాచలం ఏజెన్సీని, రాములోరి సన్నిధిని కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని, భద్రాచలంపై వరాల జల్లు కురిపించడం మినహా ఒక్కపైసా నిదిని విల్చలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో భద్రాచలం, పరిసర ప్రజలకు, సందర్శనకు వచ్చిన భక్తులకు కాలాలకతీతంగా తిప్పలు తప్పడంలేదన్నారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు భద్రాచలం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా వున్నారు.

# మహబూబాబాద్

## అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**గార్ల, అక్టోబర్ 1 (మనం న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాల పిడిఎస్ రేషన్ బియ్యాన్ని ఆదివారంనాడు పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో పండితా పురం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ సాయి ఇద్దరు వ్యక్తులు గోపాలపురం గ్రామ శివారు నుండి టాటా ఏస్ వాహనంలో సుమారు 8 క్వింటాల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని వారి నుంచి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత
### ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



**పెద్దవంగర, అక్టోబర్ 1, (మనం న్యూస్):** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. ఆదివారం రోజున నరేంద్ర మోడీ పిలుపు మేరకు మండలంలోని చిట్యాల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ ఈదురు రాజేశ్వరి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రత మన జీవన మనువాడను కొనసాగించే మార్గాలుగా నిర్దేశిస్తాయని, కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రపరచుకోవాలని గ్రామస్తులతో కలిసి జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో మరియు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తచెదారాన్ని తొలగించి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ఆవుల వసంత, కొమురవెల్లి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పరమేష్, కొయ్యేడి విజయ, రమేష్, సోమయ్య, సత్యనారాయణ, తోట స్వాతి, ఫీల్ అసిస్టెంట్ ఈదురు నారాయణ, శోభ ,ఈదురు సునీత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు మంత్రి ఎర్రబెల్లి, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు ఆశీర్వాదం

**పెద్దవంగర, అక్టోబర్ 1, (మనం న్యూస్):** మండలంలోని కోరిపెల్లి గ్రామ సీనియర్ నాయకులు మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. ముజీబుద్దీన్ సోదరుడి నిక రిసెప్షన్ కు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ సుధాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య , కోరిపెల్లి గ్రామ సర్పంచ్ గాజుల శోభ ప్రసాద్ రావు, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, శ్రీరామ్ సుధీర్, రైతు కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజసేవకు వృద్ధులు పునరంకితం కావాలి : కలెక్టర్ శశాంక




**గమహబూబాబాద్, అక్టోబర్ 1(మనం ప్రతినిధి):** వృద్ధులు సమాజసేవకు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు.ఆదివారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 33వ ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ వృద్ధులు అనడం కన్నా పెద్దలు అనే గౌరవించుకోవడం సమంజసం అని అనుభవజ్ఞుల దినోత్సవం గా పేర్కొంటే మరింత మంచిగా ఉంటుందన్నారు.భారతీయ సంస్కృతి సంప్రదాయాలు పరిగణనలోకి తీసుకుంటే ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నేటి సమాజంలో లేదన్నారు అలాగని బంధాలు తుంచుకోవద్దని ఆలోచన పెరగాలని తెలియచెప్పారు నేటి సమాజంలో బంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా కొనసాగుతున్నట్లు తెలియజేశారు.వయోవృద్ధుల కొరకు ప్రభుత్వం 2007లో చట్టం తీసుకొచ్చిందని తదనంతరం 2011లో నిబంధనలతో అమలుకు నోచుకున్నట్లు చెప్పారు. పెద్దలు అధైర్య పడరాదని ఇబ్బందులు ఉంటే అధికారులు దృష్టికి తేవాలని తప్పనిసరిగా పరిష్కారం ఉంటుందన్నారు.జిల్లాలో 47 వేల మంది వృద్ధ ఓటర్లకు ఆసరా పెన్షన్లు ఇస్తున్నట్టు తెలియచెప్పారు వయోవృద్ధుల భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించుకుంటే స్థలాన్ని తప్పనిసరిగా ఇస్తానన్నారువృద్ధులకు ఆసుపత్రులలోను బ్యాంకులలోను ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు జిల్లాలో లైబ్రరీలు 11 ఉన్నాయని అదేవిధంగా ఆరు రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేశామని మరో ఆరు రీడింగ్ రూమ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆసక్తి ఉన్నవారు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ కేంద్రానికి రాలేని వృద్ధ ఓటర్లకు ఇంటినుండే ఓటు హక్కు వేసే అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆరున్నర లక్షల ఓటర్లలో ఆరున్నర వేలు పెద్దల ఓటర్లు ఉన్నట్లు తెలియచెప్పారు.అనంతరం ఓటర్లందరినీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ డి ఆర్ డి ఏ పిడి సన్యాసయ్య ఆర్డీవోలు అలివేలు నరసింహారావు విద్యాశాఖ అధికారి రామారావు మహిళా శిశు సంక్షేమ అధికారిని వరలక్ష్మి సఖి సెంటర్ ప్రతినిధి శ్రావణి మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించినట్లు కిందిస్థాయి అధికారులు స్పందించాలి

### హైర్ బస్సు ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలి
### ఒకే మోడల్ బస్సులకు ఒకే కేఎంపిఎల్ వర్తింపజేయాలి
### హైర్ బస్సు ఓనర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మధుకర్ రెడ్డి



**తొర్రూరు, అక్టోబర్ 01 (మనం న్యూస్):** ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించినట్టు కిందిస్థాయి అధికారులు కూడా స్పందించి హైర్ బస్ ఓనర్స్ సమస్యలను పరిష్కరించాలని హెయిర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మధుకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సన్నూరు క్రాస్ రోడ్డు వద్ద గల రెడ్డి గార్డెన్ లో హైర్ బస్సు కమిటీ తోరూరు డిపో అధ్యక్షుడు రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సమస్యలపై స్పందించి తక్షణమే పరిష్కారం చూపించినట్లు కిందిస్థాయి ఉద్యోగులు కూడా స్పందించి హెయిర్ బస్సు ఓనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్టీసీ అందజేస్తున్న కేఎంపిఎల్ హైర్ బస్సులకు కేటాయించిన రీతిలో వర్తింప చేస్తే బాగుంటుందని అన్నారు. ఒకే మోడల్ బస్సులకు ఒకే కేఎంపిఎల్ వర్తింపజేయాలని అన్నారు. ఆర్టీసీని అగ్రభాగాన్ని నిలిపేందుకు హైర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ ఎల్లవేళలా కృషి చేస్తూ ఆర్టీసీ సంస్థకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హైర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ రిజనల్ అధ్యక్షుడు మారిపల్లి రామిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, తొర్రూరు డిపో కమిటీ నాయకులు ప్రదీప్ రెడ్డి, వెంకన్న, సుధాకర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు స్వచ్ఛత కార్యక్రమాలు



**మహబూబాబాద్, అక్టోబర్ 1(మనం ప్రతినిధి):** స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో స్వామి వివేకానంద సెంటర్లో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలను అదనపు కలెక్టర్ డేవిడ్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ ఫరీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ శశాంక శ్రమదానం చేపట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలకు కలిసికట్టుగా ముందుకు రావాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలని తెలియజేశారు.పరిశుభ్రత పాటించని వారికి జరిమానా విధించాలని కలెక్టర్ ఆదేశించారు.స్వచ్ఛత కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని విస్తృత ప్రచారాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేసి అవగాహన పరచాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి మహబూబాబాద్ తహసిల్దార్ ఇమ్మానియేల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 5న కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి

## – డిడిలు కట్టిన ప్రతి ఒక్కరికీ గొర్రెల పంపిణీ చేయాలి

**దంతాలపల్లి, అక్టోబర్ 1 (మనం న్యూస్):** మండలం లోరెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేసి, లబ్ధిదారులందరికీ గొర్ల పంపిణీ వెంటనే చేయాలని, అక్టోబర్ 5వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం దంతాలపల్లి మండలం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఉడుగుల ఐలయ్య, ఎర్రబోయిన మురళి పిలుపునిచ్చారు. ఆదివారం దంతాలపల్లి మండల కేంద్రంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఉడుగుల ఐలేష్, ఎర్రబోయిన మురళి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశ సాక్షిగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారని ఆశతో అప్పు తెచ్చి ఇప్పటివరకు మహబూబాబాద్ జిల్లాలో 4000 మంది లబ్ధిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలలుగా ఎదురు చూస్తున్నారని వారు అన్నారు. దంతాలపల్లి మండలంలో కూడ సుమారు 110 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరికి 43, 750 రూపాయలు చొప్పున డీడీలు తీశారని తెలిపారు. గొర్రెలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే ను కలవగా గ్రామంలో ఉన్న యాదవులు అందరూ బిఆర్ఎస్



కండువా కప్పుకోవాలని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తానని ప్రమాణం చేయాలని చెబుతున్నారని అన్నారు. గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యేల మంత్రుల ప్రమేయం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయ జోక్యం లేకుండా గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జిఎంపిఎస్ నాయకులు మిట్టపల్లి గంగయ్య, జనిగల సురేష్, జనిగల హరీష్, ఒర్రె లింగన్న, ఒర్రె ఉమేష్, బోర మల్లయ్య, కోడి ఉప్పలయ్య, కోడి సింహాద్రి, చీమల వీరప్ప, వీరబోయిన మల్లయ్య, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**పెద్దవంగర, అక్టోబర్ 1(మనం న్యూస్):** పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ముత్తినేని కమలమ్మ కుటుంబానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ 5 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్బంగా కమలమ్మ కుమారులైన ముత్తినేని విష్ణుమూర్తి, ముత్తినేని వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గోగుల వెంకటమల్లు కొద్దిరోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఇదే గ్రామానికి చెందిన యస్కే రంజాన్ అనారోగ్యంతో హాస్పిటల్ ట్రీట్మెంట్ తీసుకొని ఇంటికి రాగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయంగా 2 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రంగు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు దుంపల శ్యామ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సీతారాం, మండల నాయకులు దాసరి శీను, అనపురం శీను,గ్రామ పార్టీ



అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్, గ్రామ ఉపాధ్యక్షులు బొల్లు వెంకన్న, గ్రామ ప్రధాన కార్యదర్శి భాషబోయిన యాకయ్య, వార్డు సభ్యులు దంతాలపల్లి ఎల్లయ్య,సీనియర్ నాయకులు బండారి వెంకన్న, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు దండుగల ఎల్లయ్య, దంతాలపల్లి సోమనర్సయ్య, ఓర్సు ఎల్లయ్య, ముత్తినేని సోమేశ్వర్, తురక సుధాకర్, భాస్కర్,క్రిస్టఫర్, బొల్లు సతీష్, మద్దెల యాకయ్య, మద్దెల వెంకటసోములు, గ్రామ యూత్ అధ్యక్షులు దంతాలపల్లి ప్రశాంత్, ఎడెల్లి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్..

## –దంతాలపల్లి ఎస్ఐ సి హెచ్ రమేష్ బాబు

**దంతాలపల్లి, అక్టోబర్01 (మనం న్యూస్):** మండలంలో ఆదివారం పెద్దముప్పారం గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న బింగి సురేష్ , జజిరెడ్డిగుడెం, అర్వపల్లి, సూర్యాపేట జిల్లా కి చెందిన ఒక ట్రాక్టర్ సీజ్ చేసినట్లు దంతాలపల్లి ఎస్సై రమేష్ బాబు తెలియజేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు వాగు నుండి కాని ఇతర వాగుల నుండి కానీ ఇసుకను అక్రమంగా తరలించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఏ ఎస్సై,హెడ్ కానిస్టేబుల్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన నాగమణి నియామకం

**గార్ల, అక్టోబర్ 01(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గార్ల మండలం సీతంపేట ఎంపిటీసి గుండెబోయిన నాగమణిని నియమిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి ఆదివారంనాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ నా మీదా నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు నా వంతుగా కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు.తనకు అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మురళీ నాయక్ డాక్టర్ రామచంద్ర నాయక్ పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు వేంనరేందర్ రెడ్డి ఇల్లందు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గార్ల మండల నాయకులు సూరపు రెడ్డి వెంకట్ రెడ్డి,కోనకంచి రామకృష్ణ రావు,జాస్తి సాగర్ బాబు గార్ల,బయ్యారం మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.





# మంత్రికి ట్రెస్మా మద్దతు

## నిర్మల్ హృదయ్ స్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం

## అభివృద్ధి చేశా... ఇంకా చేసేందుకు అవకాశం కల్పించాలి

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, అక్టోబర్ 1(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలో ప్రైవేట్ స్కూల్స్ అధ్వర్యంలో నిర్మల్ హృదయ స్కూల్ అవరానంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు..కేసీఆర్ లాంటి లెజెండరీ ఉద్యమ నేత.. లెజెండరీ ముఖ్యమంత్రి క్యాబినెట్ లో మంత్రి గా ఉండటం నా పూర్వజన్మ సుకృతం.ఉద్యమ నేతనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం గప్ప విషయం. ఎమ్మెల్యేగా అయిన నాడు ఏమి లేని ఖమ్మంను నా చేతిలో పెట్టారు. నేను ఎమ్మెల్యేగా అయిన నాటికి ఖమ్మంలో పాత బస్టాండ్, పాట ప్రభుత్వ ఆసుపత్రి, నాలుగు రోడ్లు, ట్రాఫిక్ జామ్ లు.. సరిగ్గా ఒక కుటుంబంతో బయటకి వెళ్లి గడపడానికి ఒక్క ప్రదేశం కూడా లేదు.మహా అయితే హవేలీ రెస్టారంట్ కు వెళ్లి భోజనం, లేదంటే సినిమా తప్ప ఇతర ఏ ఆహ్లాద ప్రదేశాలు ఒక్కటి అంటే ఒక్కటి కూడా లేదు.. కాని నేడు ఖమ్మంలో ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడ పదుల సంఖ్యలో ఆహ్లాదం పంచే పార్కులు, ఆట ప్రదేశాలు, విశాలమైన్ రోడ్లు ఎర్పాటు చేశాం..ఖమ్మం నగరంలో



అనేక చోట్ల పార్కులు, గ్రంధాలయం, ట్యాంక్ బండ్ లో అనేక ఆహ్లాదకర ప్రదేశాలు, త్రాగునీరు కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ లు, ఓపెన్ జిమ్ లు,గ్రాఖ్కి కేనాల్ వాకింగ్ ట్రాక్ లు, నూతన బస్ స్టాండ్, సర్దార్ పటేల్ స్టేడియం లో వివిధ ఇండోర్ ఔట్ డోర్ క్రీడా స్టేడియంలు, రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ లు ఇలా అనేక అభివృద్ధి పనులు చేసి మీకు అందించిన.ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయి.. ఖమ్మం అభివృద్ధి కోసం చాలా ఆలోచనలు ఉన్నాయి.. వాటన్నిటిని పూర్తి చేయాలనే తృష్ణతో ఉన్న. మళ్ళీ గెలిచిన తరువాత వాటన్నిటిని కూడా చేసి మీకు అందిస్తా.76 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో ఖమ్మం నియోజక వర్గంకు మంత్రి పదవి ఎప్పుడూ, ఏ ప్రభుత్వం ఇవ్వలే.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు ఆ అవకాశం ఇచ్చారు.. వారు క్యాబినెట్ లో మంత్రి పదవి రావడం వల్ల నేడు వేల కోట్ల నిధులు తీసుకురాగలిగినం. మనం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటతో అభివృద్ధి విషయంలో పోటీ పడుతున్నాం.. ఆ స్థాయిలో మనం నిధులు తెచ్చు కొగలిగినం. ఇక్కడ ఎవరికి ఇబ్బంది కలుగకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ.. ప్రజా ప్రయో జనా లను కాపాడుతు ముందుకు సాగుతున్నం. బుద్ధిజీవు లంతా ఆలోచించాలి. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి మళ్ళీ గెలిపించాలని కోరుతున్నా..ప్రైవేట్ నిర్మల్ హృదయ పాఠశాల మ్యానేజ్మెంట్ సాంబశివా రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవి భారత్ రెడ్డి అధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్ శ్రీవిద్య నాగరాజు, బత్తుల మురళీ, గొల్లపూడి రామ్ ప్రసాద్, కేశా వీరన్న, రాంచందర్, అప్పారావు, సుధాకర్ రెడ్డి, న్యూ విజన్ ప్రసాద్, శెట్టి భాస్కర్, యాదవ్, పవన్, కిషోర్, సందీప్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు

**పెద్దవంగర, అక్టోబర్ 1(మనం న్యూస్):** పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ముత్తినేని కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించినందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్,సుధాకర్ రావు ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారులు ముత్తినేని విష్ణుమూర్తి వెంకన్నలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ముత్తినేని శ్రీనివాస్, ఉపసర్పంచ్ మొగ్రిగాడుదుల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమార స్వామి, వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్థన్, నాయకులు బొల్లు ఊషయ్య, వెంకటేశ్వర్లు, దంతాలపల్లి శ్రీనివాస్,శ్రీను, సతీష్, గణేష్, సాంబాబు, నవీన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.